


"సార్ కొంచెం సద్దుకుని కూర్చుంటారా" అన్న నా తోటి ప్రయాణీకుడి మాటలకు, ఈ లోకంలోకి వచ్చి పడ్డాను.

ఆశ్చర్యం!

అంతగా లీనమైపోయానన్న మాట!

సరిగా సర్దుకుని కూర్చుని, అతనికి సీటిచ్చాను!

అంతే!

తిరిగి నా లోకం నాది!

ఇంతకీ, ఇంత దాకా నేను ఏం చేస్తున్నట్టు?

కిటికీ ప్రక్కనే కూర్చుని, నా ఎదురు కిటికీ పక్కన కూర్చున్న ఆమెను సిన్సియర్‌గా గమనిస్తున్నాను.

రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ ఎంతో హుందాగా, నిండిన జనంతో నిండు గర్భిణిలా గాలిని ఛేదించుకుంటూ సాగిపోతోంది.

విజయవాడ నుంచి బయలుదేరి సుమారు గంట దాటింది.

ఆమె ప్రక్కన కూర్చున్నది, బహుశా ఆమె తండ్రి అనుకుంటా!

దీక్షగా దినపత్రిక చదవటంలో నిమగ్నమయ్యాడు.

కంఫర్ట్‌బుల్ సీట్ కనుక, తీరికగా ఆమెను గమనించడానికి కావలసినంత తీరుబడి దొరికింది.

అరగంట నుంచి, ఆమె కంట పడకుండా, ఆమెనే చూడటం కొంచెం కష్టంగానే వుంది మరి?!

అసలు ఈ పని నేను ఎందుకు చేస్తున్నట్టు?

నిజం చెప్పాలంటే...

ఈ ప్రశ్నకు జవాబు, నా దగ్గర లేదు.

అందుకు కారణం...

మనలో కలిగే కొన్ని స్పందనలకు 'రీజనింగ్' వుండదు.

నేను ఆమెను గమనించడంలో వున్న అంతర్యం....

కేవలం భౌతికపరమైన శారీరక ఆకర్షణ ఏ మాత్రం కాదు. ఎందుకంటే,

నలభై రెండేళ్ల నాకు ఇంటి దగ్గర ముచ్చటైన భార్య, ముద్దులు గొలిపే కొడుకు వున్నారు. వయస్సు పరంగా కలిగే ఇన్‌ఫాచుయేషన్ అంతకన్నా కాదు. ఎందుకంటే ఆమె మెడలో

[illegible] మెరిసిపోయే మంగళసూత్రం సాక్షిగా, నేను ఆమెను 'వాంఛతో ' చూడట్లేదు.

మరేంటి!

సమాధానం కేవలం, నా మనసుకు మాత్రమే తెలుసు!

అది,

కేవలం అనుభవయోగ్యమైన "ఆరాధనా" భావన.

మహనీయురాలు "మదర్‌థెరిసా" పటాన్ని చూసిన వెంటనే మనసులో మెదిలే భావన వంటిది.

నాకున్న కొద్దిపాటి భావుకత నాకు నేర్పింది ఏమిటంటే!

కొన్ని అందమైన అనుభూతులను ఎవరి మనసులలో వారే దాచుకోవటం మంచిది.

ఇప్పుడు జరుగుతున్నది అదే!

మన జీవితంలో కొన్ని స్పందనలు ఎప్పుడు, ఎందుకు, ఎలా కలుగుతాయో, ఎవరికీ అర్థం కాదు.

ఇలా సాగుతున్న, నా ఆలోచనలను భగ్నం చేస్తూ,

"బాబూ! ఎంత దాకా మీ ప్రయాణం" అన్న ఆమె తండ్రి గారి మాటలకు "వైజాగ్ దాకా" అన్నాను ముక్తసరిగా

"అవునూ! అన్నవరం వెళ్లేసరికి టైము ఎంతవుతుంది" మరో ప్రశ్న.

కొంత అసహనంగా "సుమారు పదకొండు గంటలండీ" అన్నాను.

అప్పటిదాకా తన ఆలోచనలతో బయటకు చూస్తూ కూర్చున్న ఆమె క్షణం పాటు నా వైపు తదేకంగా చూడటంతో,

నాలో ఏదో తెలియని భావన. నిజంగా కొంత ఆందోళన. ఎందుకో మెల్లగా ఆమె తండ్రితో కబుర్లు కలిపి, ఆమెను ఇంప్రెస్ చేయాలన్న కోరిక కలిగింది నాకు.

సొత్కర్ష అనుకోకపోతే, నాదో చిన్నమాట.

సందర్భానుసారంగా, అవతలివాళ్ళు ఇంప్రెస్ అయ్యేలా ఏ విషయం గురించైనా ఎంతో కొంత మాట్లాడగల ఎబిలిటీని మా నాన్నగారు నాలో పెంచారు.

చదివింది, చదివిస్తున్నది జువాలజీ అయినా నాకు జాషువాగారి రచనలన్నా, జాను తెలుగు పాటలన్నా చాలా ఇష్టం.

## పాయసం పద్యాలు

### ఆల్ టు ద లార్డ్

తిరుమలలో అంతా ఎంతో ఆనందం
స్వామిదర్శనం మాత్రం బహుభేదం
తోసి, తొక్కి పైగా లాగి పారవేయడం
స్వామి వినబడటం లేదా బాధానాదం!?

పూజారి తప్ప ఎవరవసరం గర్భగుడిలో
'మూవింగ్ ప్లేట్స్' పెట్టడమే ఇక మార్గం!
జనమంతా బిడ్డలే కదా ఆయన ఒడిలో
నా సూచన పాటిస్తే తిరుమల భక్తుల స్వర్గం!!

వెయిటింగ్ హాళ్ళలో ఇకపై శాశ్వతంగా
ఇనుపవైనా సరే కుర్చీలు అవసరం!
పట్టించుకోకపోవడం వుంది వింతగా
డబ్బులేదా స్వామికి? చేయనా విన్నపం!?

తమ తప్పులు తెలుసుకోవాలి కుర్చీలు
వింటే కంపరంగా వుంది 'అవినీతి' వార్తలు!
కోపం వస్తే స్వామి కుక్కుతాడు మిర్చీలు
ఆపై కంచర గాడిదలకు మళ్లే వాతలు!!

**-పాయసం సుబ్రహ్మణ్యమహర్షి**

ఆనాటి సంపూర్ణ రామాయణం నుంచి నేటి సమరసింహా రెడ్డి వరకు, ఇంటి ముంగిట పెట్టే గొబ్బెమ్మల నుండి గోల్డ్‌స్మిత్ రచనల వరకు దేని గురించైనా అనర్గళంగా మాట్లాడటం అలవాటు.

కాస్త చొరవ తీసుకొని... "మాష్టారూ! అన్నవరం దాకానా!? లేదా ఇంకెక్కడికైనా వెళ్ళాలా" అన్నాను.

"లేదు నాయనా! అన్నవరం వరకే! ఎప్పటి నుంచో మా అమ్మాయి గొడవ పెడుతుంటే ఇప్పటికి తీరుబడి అయింది" అన్నాడు.

మెల్లగా మా సంభాషణ అలా అలా సాగిపోయింది.

మధ్య మధ్యలో ఆ అమ్మాయి (ఆమె) మమ్మల్ని గమనిస్తున్నదని నేను గమనించాను.

అంతలో ఒక్కసారి పెద్ద జర్క్‌తో ట్రైన్ ఆగింది.

కంపార్ట్‌మెంట్ అంతా కలవరం.

తోటి ప్రయాణికులలో రకరకాల రియాక్షన్.

కొంతమంది తలుపువైపు నడుస్తున్నారు.

కొందరేమో కారణం గెస్ చేయటానికి ప్రయత్నిస్తున్నారు.

నాకెందుకో చాలా అసహనంగా వుంది.

బాగా విసుగ్గా వున్నట్టుంది. ఆమె తండ్రి డోర్ దగ్గరకు వెళ్ళి నిల్చున్నాడు.

ఇదే అదనుగా, ఆమెతో మాట కలిపాను.


"నాపేరు సుందర్! వైజాగ్‌లో జాబ్ చేస్తున్నాను..."

ఇంకేం చెప్పాలో అర్థం కాలేదు.

ఆమె కేవలం తల వూపి, సుతారంగా నవ్వింది.

అందుకు ఆనందంగా వున్నా, సమాధానం రానందుకు కొంత అసంతృప్తి .

పని కట్టుకుని చేతిలోని 'ప్రియదత్త'



వారపత్రికను ఆమెకు ఆఫర్ చేశాను.

పొలైట్‌గా తీసుకొని, పేజీలు తిప్పసాగింది.

అంతలో నా పక్కన కూర్చున్న ప్యాసెంజర్ విషయం కనుక్కు వచ్చి "వాక్యూమ్ ట్యూబ్ కట్ అయిందట. గంట పడుతుంది ట్రైన్ కదలడానికి" అన్నాడు.

చిరాగ్గా లేచి, ట్రైన్ నుంఛి బయటకు దిగాను. గంటకు అనుకుంటూ తిరిగి ట్రైన్ బయలుదేరింది.

బడలికగా అనిపించింది. సీట్లో వెనక్కి వాలి కండ్లు మూసుకున్నాను. కొంతసేపు తరువాత "అన్నవరం వచ్చేస్తోందమ్మా! లగేజీ తీసి బయటపెట్టు" అన్న మాటలు వినిపించి కండ్లు తెరిచాను.

సడెన్‌గా నా మనసులో ఏదో తెలియని వెలితి దిగులు.

అందుకు కారణం,

ఆమె దిగి వెళ్ళిపోతోంది.

అయితే,

మళ్ళీ కలవగలనా?! కలవగలనన్న చిన్ని ఆశ?! మెల్లగా లేచి, ట్రావల్‌బ్యాగ్ తీసుకుని ముందుకు వెళుతూ

క్షణం ఆగి, నా వైపు సూటిగా చూస్తూ నేనిచ్చిన వారపత్రికను తిరిగి నాకు అందించింది.

ఎందుకో, సూటిగా తన కళ్లలోకి చూడలేక తల దించుకున్నాను. బహుశా, నా కండ్లలో ఏర్పడ్డ సన్నటి కన్నీటి పొర ఆమె గమనిస్తుందన్న భయం చేత కావచ్చు.

ఆగిన రెండు నిముషాలకే మళ్లీ ట్రైన్ బయలుదేరింది.

ప్లాట్‌ఫారం దాటేవరకు నా చూపుల ఆమెనే అనుసరిస్తున్నాయి.

ఆమె కూడా ఒకటికి రెండు సార్లు వెనక్కి తిరిగి చూసింది.

పదినిముషాలు గడిచాయి.

కర్చీఫ్‌తో కళ్లు అద్దుకుని, వీక్లీ పేజీలు మెల్లగా తిప్పడం మొదలుపెట్టాను.

ముప్పయ్యో పేజీలో ముచ్చటగా మడచి వుంచిన ఓ ఉత్తరం. ఆశ్చర్యం! ఊహించలేని విషయం.

పెరుగుతున్న టెన్షన్‌ని ఆపుకుంటూ మెల్లగా ఆ ఉత్తరాన్ని తెరిచి చదవటం మొదలుపెట్టాను.

"ప్రియమైన మీకు!

ఆశ్చర్యపోకండి. నాకు మిమ్మల్ని ఎలా సంబోధించాలో తెలియడం లేదు. కారణం, మనకు ఇంతకు ముందు ఏ మాత్రం పరిచయం లేదు.

మీరు ట్రైన్ ఎక్కినప్పటి నుంచి, నన్నే గమనిస్తున్నారని నాకు తెలుసు. అందుకు నాకు కొంత గర్వంగా కూడా వుంది. తెలుసా!

కాని, మీరు ఆశించినట్లు నేను మీతో మాట్లాడలేను. అందుకే మీరు పలుకరించినా ఏమీ ఫలితం లేకపోయింది. అందుకు మీరు డిజపాయింట్ అయ్యారని నాకు తెలుసు. మీకో విషయం చెప్పనా?! అన్నింటినీ నాకు ప్రసాదించిన ఆ దైవం, ఒక్క విషయంలో లోపం చేశాడు. అదేమిటో తెలుసా?! మనసులోని మాట చెప్పుకునే 'మాట' లేకపోవడం. నమ్మలేకపోతున్నారు కదూ... కాని ఇది నిజం. నా మూగవేదనను అర్థం చేసుకునే ఒకే ఒక వ్యక్తి, మా నాన్నగారు. ఇప్పటికీ నన్ను ఒక పసిపాపలా చూసుకుంటారు. ఇక అమ్మంటారా, క్షణం కూడా నన్ను వదిలి వుండలేదు.

ఇకపోతే మా శ్రీవారు... ఎంతో ఉన్నత భావాలున్నాయనుకున్న శ్రీమాన్ మా శ్రీవారు, నన్ను ఆదర్శ వివాహం చేసుకున్నారు. కాని, సంవత్సరం గడిచేసరికి మోహం మొత్తి 'రియాలిటీని' భరించలేక రీసెంట్‌గా విడాకులిచ్చేశారు.

ఎనీవే, నా గతం గురించి నేను ఆలోచించను. ఎందుకంటే నేను చాలా ప్రాక్టికల్‌గా ఆలోచించడం మొదలుపెట్టాను. ఐ ఫీల్ వెన్ సర్టన్ థింగ్స్ కెనాట్ బి క్యూర్డ్, సింప్లీ దె హ్యావ్ టు బి ఎండ్యూర్డ్. ఇవన్నీ ఎందుకో మీకు తెలపాలనిపించింది. కారణం, మీలో నేను

### విశ్వప్రయత్నం


**నేను**

నాగది కిటికీలోంచి
బయట ప్రపంచాన్ని
స్పర్శించినప్పుడు
అనంతవిశ్వంలో రేణువును!

నేను నాగది
కిటికీలు మూసేసి
నాలోకి నేను
చూసుకున్నప్పుడు
మానవతా దీపాన్ని
నేనొక్కణ్ణే వెలిగిస్తున్న
భావన!

ఇప్పుడు
గదికి కిటికీలు లేసేసి
గుండె గుమ్మానికి
పారదర్శక శూన్యాన్ని అద్ది
స్వార్థాన్ని కడిగేద్దామని
స్వప్నాలస్నానం మానేద్దామని
విశ్వప్రయత్నాలు మొదలెట్టేను!

-గుడిమెట్ల గోపాలకృష్ణ





## జ్ఞానోదయం

ఒక పక్క కరీనా కపూర్ గ్లామర్ రోల్స్‌ను తన్నుకుపోతుంటే మరొక పక్క ప్రీతీజింతా మంచి బ్యానర్స్ ఆఫర్స్‌ను తన్నుకుపోతోంది. నోటి దురుసుతనంతో వచ్చిన అవకాశాలన్నీ జారవిడుచుకుంటున్న కరీనాకు ఈ దెబ్బతో తల తిరిగింది. 'ఇకముందు కెరీర్‌ను ఎంతో జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటాను. ఇప్పటివరకూ తెలిసీ తెలియక చేసిన తప్పులను సరిదిద్దుకుంటాను' అని వీర లెవెల్లో స్టేట్‌మెంట్స్ ఇస్తోంది. ప్రస్తుతం కరీనా ఆశలన్నీ హిందీ 'ఖుషీ' మీద పెట్టుకొని ఉంది. స్టార్‌డమ్ ఉంది కదా అని నోరుపారేసుకుంటే చివరికి అది తిప్పి తనకే తగులుతుందని కరీనాకు జ్ఞానోదయం అయిందన్నమాట. (పూర్ కరీనా.)

గమనించిన కన్‌సర్న్. మీరెంత దాచుకున్నా, మీ కంటిలో ఏదో తెలియని ఆర్తిని గమనించాను.

మీలో ఏదో రెస్ట్‌లెస్‌నెస్ నేను గమనించాను. కాని, ఒక్కటి మాత్రం చెప్పగలను. ప్రశాంతంగా వున్న నా మనసులో ఏదో తెలియని ఆలజడి రేపారు మీరు. అది అట్రాక్షన్ కాదు, ఇన్‌ఫాచ్యుయేషన్ అంతకన్నా కాదు. కేవలం ఆత్మీయతతో నిండిన ఒక ఆప్తుని పలకరింపు. మరి, ఆ ఆలజడికి కారణం... ఆ ఆత్మీయత దూరమవుతోందన్న భావన. విచిత్రం, ఇటువంటి స్పందన నాలో ఇదివరకెన్నడూ కలగలేదు. కారణం తెలీదు. ఈ ఉత్తరం ముగించే ముందు ఒక చిన్న మాట. కొన్ని అనుభూతులను మన మనసులో పదిలపరుచుకోవాలి. మన ఈ కలయిక కాకతాళీయం కావచ్చు. కాని ఈ అనుభూతి మాత్రం శాశ్వతంగా నా మనసులో నిలిచిపోతుంది. బై!

మీకేమీ కాని

'నేను'

ఒక్కమారు నా గుండెను ఎవరో పిండేసిన ఫీలింగ్. ఆమెకు 'మాట' రాదన్న మాటను నేను ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నాను.

ఇంతకీ, నేనెవరు ఆమెను అంతగా అనలైజ్ చేయటానికి!

ఆమెకు నాకు గల సంబంధం ఏమిటి?

అది కేవలం....

రెండు సమాన మానసిక స్థాయిలో నిల్చిన మనసుల మధ్యన ఏర్పడిన అనిర్వచనీయమైన 'నిర్వచనం'

చివరిగా... మన జీవితంలో తారసపడే కొందరు వ్యక్తులతో మనకు ఏర్పడే అనుబంధం, కేవలం అనుభవయోగ్యం!!!

❀

# పాఠకుల కోసం ప్రత్యేక శీర్షికలు

ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికలో పాఠకులు పాల్గొనడానికి అవకాశం కల్పించే కొన్ని ప్రత్యేకమైన శీర్షికలను ప్రచురిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

ఈ క్రింద పేర్కొన్న శీర్షికలలో దేనిని గురించైనా పాఠకులు తమ అనుభవాలను అరఠావు పేజీకి మించకుండా వ్రాసి పంపవచ్చును. మాకు అందిన రచనలలో ప్రచురణ యోగ్యంగా వున్నవాటిని స్వీకరించి, పంపినవారి ఫోటో చిరునామాలతో ప్రచురిస్తాము. ప్రచురించిన ప్రతి రచనకు పారితోషికం అందజేస్తాము.

## శీర్షికలు:

1. మరపురాని సంఘటన.
2. మోసపోయిన సందర్భం.
3. కథకాని కథ. (మీ అనుభవంలోని విచిత్రమైన వింత సంఘటన)
4. టెలివిజన్‌లో మీరు చూస్తున్న సీరియల్స్‌పై మీ అభిప్రాయాలు.
5. మీ ప్రాంతంలో ఏం జరుగుతోంది/జరగడంలేదు.
6. నేను చూసిన మొదటి సినిమా.
7. నాకు నచ్చిన ఉద్యోగం/వృత్తి/వ్యాపారం.
8. మా వారితో/ఆవిడతో తొలి పరిచయం.
9. మా ఇంట్లో "చిచ్చర పిడుగు" మీ ఇంట్లో పిల్లలతో జరిగిన మరువలేని అద్భుతమైన అనుభవం.

**మీ రచనలను - సంపాదకుడు, ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రిక, పోస్ట్ బ్యాగ్ నెం.399, మైలాపూర్, చెన్నయ్- 600 004. చిరునామాకు పంపగోరుతున్నాము.**

- సంపాదకుడు